క్లుప్తంగా

50 రోజులకు చేరిన రిలే నిరాహార దీక్ష



దీక్షలో పాల్గొన్న అఖిలపక్షాల నాయకులు

మునుగోడు: మండలంలోని కిష్టాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం 50వ రోజుకు చేరుకుంది. ఫార్మా వ్యతిరేక కమిటీ కన్వీనర్ భీమనపల్లి సైదులుతో పాటు కమిటీ సభ్యులు దీక్షకు మద్దతు పలికారు. కార్యక్రమంలో మునుకుంట్ల భూపాల్, పతంగి రవి, బోయ లింగస్వామి, మాధవరెడ్డి, మోహన్ రెడ్డి, మునుకుంట్ల మల్లయ్య, శుఖర్, భరత్, వెంకన్న, లింగస్వామి, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కేతేపల్లి: మండల కేంద్రంలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను నరికివేస్తున్నందున శనివారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల ట్రాన్స్‌కో ఏఈ గాబ్రియేల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా నర్సింహ



మునుగోడు: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మునుగోడు మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ముచ్చపోతు నర్సింహను నియమించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన నియమకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెలమల్ల కృష్ణారెడ్డితో పాటు, డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్‌లకు నర్సింహ కృతజ్ఞతలు తెలిపారు.

11న ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ మహాసభ



కరపత్రాలు విడుదల చేస్తున్న ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు

మర్రిగూడ: ఎస్సీ వర్గీకరణ సాధనకు ఆదివారం యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో జరిగే ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ఉమ్మడి జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరి సోమన్న కోరారు. శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలో ఆయన మహాసభ కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. మహాసభకు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ బోడ సునీల్, నాయకులు ఇరిగి శ్రీశైలం, కొమిరి స్వామి, జిల్లా తిరుమలేష్, గ్యార శ్రీనివాస్, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లుకు సన్మానం

నకిరేకల్: నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో 15 రోజులుగా ప్రయాణికులకు, బాటసారులకు ఫిల్టర్ వాటర్‌ను అందజేస్తూ వారి దాహార్తిని తీరుస్తున్న టీడీపీ సీనియర్ క్రియాశీలక సభ్యుడు వాలుగొండ వెంకటేశ్వర్లును శుక్రవారం ఆ పార్టీ నాయకులు స్థానికంగా సన్మానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాతాకుల అంజయ్య, మాజీ సర్పంచ్ పన్నాల రాఘవరెడ్డి, నక్క రాంభనేష్‌ముదిరాజ్, చిరంజీవి, కస్తూరి మోహన్, వెంకటేషం, గజం ఆదినారాయణ తదితరులున్నారు.

అర్హులకు ఇంటి స్థలాలు కేటాయించాలి

చిట్యాల: మండలంలోని చిన్నకాపర్తిలో ఇంటి స్థలాలను అర్హులైన వారికి కేటాయించాలని మాజీ ఉపసర్పంచ్ రుద్రారపు శ్రీను, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్నగౌడ్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో రెవెన్యూ అధికారులను కోరారు. అధికార పార్టీకి చెందిన వారికి కేటాయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, అలాకాకుండా గ్రామసభ నిర్వహించి అర్హులను గుర్తించాలని తెలిపారు.

రెడ్డి సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

కట్టంగూర్: మండలంలోని పామనగుండ్ల గ్రామంలో శుక్రవారం రెడ్డి సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి గ్రామ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుంభం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా గోదల వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కుంభం తిరుమలరెడ్డి, కార్యదర్శిగా కుంభం అనిల్‌రెడ్డి, కోశాధికారిగా కుంభం వెంకట్‌రెడ్డి, సభ్యులుగా సూదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సాయికృష్ణారెడ్డి, కొండి దిలీప్‌రెడ్డి ఎన్నికయ్యారు.

వీధిలైట్లు వెలగట్లే..



వీధిలైట్లు వెలగకపోవడంతో అంధకారంలో ఉన్న మర్రిగూడ చౌరస్తా

- రాత్రి వేళల్లో అంధకారంలోనే మర్రిగూడలోని పలు గ్రామాలు
- ఇబ్బంది పడుతున్న మండల ప్రజలు
- కొన్నిచోట్ల పగటిపూటే వెలుగుతున్న వీధి దీపాలు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు



రాంరెడ్డిపల్లిలో వెలగని వీధిలైట్లు

మర్రిగూడ : గ్రామాల్లో రాత్రి సమయంలో వీధిలైట్లు వెలగకపోవడంతో అత్యవసర పనుల నిమిత్తం బయటకు వెళ్లాలంటే చీకటిమయంగా ఉండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మర్రిగూడ మండలంలోని 20 గ్రామ పంచాయతీలు 25 ఆవాసా ప్రాంతాలకు మర్రిగూడ, దామెరభీమనపల్లి, శివన్నగూడ, కుదభాక్షపల్లి నాలుగు సబ్‌స్టేషన్ల నుంచి ప్రతిరోజు 4.5 మెగావాట్ల విద్యుత్ సరఫరా అవుతుంది. ఏ గ్రామంలో చూసినా రాత్రి సమయంలో వీధిలైట్లు వెలగకపోవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇటీవల ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కాకుండా ఇతర సంస్థకు వీధిలైట్ల ఏర్పాటు కాంట్రాక్ట్ ఇచ్చింది. ఆ సంస్థ వారు నిర్వహణ సక్రమంగా చేయకపోవడంతో పూర్తిస్థాయిలో వీధుల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయకపోవడం, ఏర్పాటు చేసినవి పలుచోట్ల ఉదయం సమయంలోనే వెలగడం, రాత్రి సమయంలో వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

మర్రిగూడ బస్టాండ్ నుంచి చౌరస్తా వరకు..

మర్రిగూడ మండల కేంద్రం ప్రధాన రహదారి అయిన బస్టాండ్ నుంచి చౌరస్తా వరకు వీధిలైట్లు పూర్తిగా వెలగడం లేదు. పలుమార్లు అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందన కరువైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుచోట్ల ఉదయం, రాత్రి తేడా లేకుండా వీధి లైట్లు ఎప్పుడూ వెలుగుతూనే ఉన్నాయి. సంబంధిత అధికారులు స్పందించి వీధి లైట్లు వెలిగేలా చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు



వీధుల వెంట నెలల తరబడి విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో సమీప ఇళ్లలో ఉండే ప్రజలు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. మర్రిగూడ ప్రధాన రహదారి వెంట విద్యుత్ దీపాలు వెలగకపోవడం ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది. అధికారులు స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలి.

–బూరుగు నాగరాజు, మర్రిగూడ

మరమ్మతులు చేయడం లేదు



మా ఇంటికి వెళ్లే దారి వెంట వీధిలైట్లు వెలగడం లేదు. రాత్రి సమయంలో బయటకు వెళ్లాలంటే సమీప ఇళ్లతోపాటు వీధిలోని వారంతా భయపడాల్సిన పరిస్థితి వస్తుంది. మా వీధి సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ అయింది. దానికి మరమ్మతులు చేపట్టడం లేదు.

–మానుపాటి గణేశ్, రాంరెడ్డిపల్లి

సర్పంచ్‌ల దృష్టికి తీసుకెళ్లాం

పలు గ్రామాల్లో విద్యుత్ దీపాలు వెలగడం లేదని సర్పంచ్‌ల దృష్టికి తీసుకెళ్లాం. కొత్త కనెక్షన్ ఏర్పాటు చేసినప్పటికీ దానికి థర్డ్ వైర్ కనెక్షన్ ఇవ్వనట్లు తెలిసింది. కనెక్షన్ ఇస్తే విద్యుత్ ఆదా చేయవచ్చు. విద్యుత్ ఆదా చేయకపోతే విద్యుత్ అదనపు చార్జీలు భరించాల్సి వస్తుంది. – రాజేష్, విద్యుత్ ఏఈ



మర్రిగూడలో పగలు వెలుగుతున్న వీధిలైట్లు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

శాలిగౌరారం: మండల కేంద్రంలో శుక్రవారం శాలిగౌరారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురుజాల అనంతరామశర్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు వెంకటేశ్వరశర్మ–రమాదేవిలు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నల్లగొండకు చెందిన సంకల్ప మల్టిస్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని సర్పంచ్ బట్ట హరిత, ఎంపీటీసీ జోగు సైదమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. వైద్య నిపుణులు దిలీప్‌కుమార్, కరీం, సుమోషల బృందం 150 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్‌చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, సంఘం సీఈఓ నిమ్మల ఆంజనేయులు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు బుడిగె శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి దునుక వెంకన్న, ప్రతినిధులు మారం వేణుగోపాల్‌రెడ్డి, దామెర్ల శ్రీనివాస్, రామడుగు వెంకటరామశర్మ, రామలింగయ్యశర్మ, రామ్మూర్తి పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు



నారాయణ స్కూల్‌లో పుస్తకాలు, బ్యాగులు విక్రయిస్తున్న గదిని సీజ్ చేస్తున్న ఎంఈఓ

నకిరేకల్: ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి నాగయ్య హెచ్చరించారు. నకిరేకల్‌లోని నారాయణ స్కూల్‌లో పుస్తకాలు, బ్యాగులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఫిర్యాదు రావడంతో ఎంఈఓ శుక్రవారం పాఠశాలను సందర్శించారు. పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్న గదిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నడిపినా, అక్రమంగా ఫీజులు వసూలు చేసినా, సమయ పాలన పాటించకపోయినా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మంత్రి తలసానికి స్వాగతం



మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ, తహసీల్దార్

నార్కట్‌పల్లి: నకిరేకల్ నియోజకవర్గంలో రెండో విడత గొర్రెల పంపిణీకి హాజరయ్యేందుకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం హైదరాబాద్ నుంచి నకిరేకల్‌కు వెళ్తుండగా నార్కట్‌పల్లిలో కొద్దిసేపు ఆగారు. ఈసందర్భంగా ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, తహసీల్దార్ పుల్లి సైదులు, ఎంపీడీఓ యాదగిరిలు ఆయనకు స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు.

పేదల సంక్షేమానికి బీఆర్ఎస్ పెద్దపీట



మునుగోడులో బీసీ కులాల వారికి రూ.లక్ష ఆర్థిక సాయం చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే



చండూరు రహదారి బంగ్లాలో వ్యాపారులతో సమావేశమైన ఎమ్మెల్యే కూసుకుంట్ల

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

మునుగోడు: పేదల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సంక్షేమ దినోత్సవం సందర్భంగా మునుగోడులో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఉచిత విద్యుత్, ప్రమాద బీమా, రైతు బంధు అందుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. అంతేకాకుండా పేదింటి ఆడ బిడ్డల వివాహానికి కల్యాణలక్ష్మి, కుల వృత్తిదారులను ప్రోత్సహించేందుకు సబ్సిడీ రుణాలు, గొల్ల, కురుమలకు గొర్రెలు, దళితులకు దళిత బంధు పథకాలు ప్రభుత్వం చేపట్టిందన్నారు. అనంతరం బీసీ కులాల వారికి మంజూరైన రూ.లక్ష ఆర్థిక సాయంతో పాటు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో గీత పారిశ్రామిక సంఘం చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఎంపీపీలు, కర్నాటి స్వామి, పల్లె కళ్యాణి, జెడ్పీటీసీలు కర్నాటి వెంకటేషం, వీరమళ్ల బానుమతి, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, సర్పంచ్, ఎంపీటీసీలు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు సహకరించాలి

చండూరు: చండూరు మున్సిపాలిటీలో 2.5 కిలోమీటర్ల మేర జరిగే రోడ్డు విస్తరణకు వ్యాపారులు సహకరించాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో వ్యాపారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు వెడల్పుతో పట్టణం అందంగా తయారు కాబోతుందన్నారు. ట్రాఫిక్ సమస్య ఉండదని తెలిపారు. విస్తరణ పనులు త్వరలో మొదలు కానున్నాయన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు తోకల వెంకన్న, అన్నెపర్తి శేఖర్, కోడి వెంకన్న, గుంటి వెంకటేశం, యాదయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ధాన్యం కొనుగోళ్లు పూర్తి

మునుగోడు: మునుగోడులో రైతుల వరి ధాన్యం అధికారులు పూర్తిస్థాయిలో కొనుగోలు చేయలేకపోయారు. దీంతో రైతులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అధికారులపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు పలు పత్రికలకు తమ గోడును విన్నవించుకున్నారు. ఈమేరకు స్పందించిన అధికారులు ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచారు. మూడు రోజుల క్రితం వరకు పలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం అధికారులు గురువారం పూర్తిగా కొనుగోలు చేశారు. ఈ ఏడాది మండల వ్యాప్తంగా మొత్తం 11 కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో 5 పీఏసీఎస్, 6 ఐకేపీ కేంద్రాలు ఉన్నాయి. ఆ కేంద్రాలకు 3,422 మంది రైతులు లక్షా 98వేల 254 క్వింటాళ్ల ధాన్యం తీసుకురాగా తూకం వేసి మిల్లులకు తరలించారు. కొనుగోలు చేసినా ధాన్యం డబ్బులు వెంటనే తమ ఖాతాల్లో జమ చేస్తే ఖరీఫ్ సాగుకు అవసరమైన పెట్టుబడికి వినియోగించుకుంటామని పలువురు రైతులు పేర్కొంటున్నారు.

కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ: ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం నల్లగొండ పోలీస్ ఆడిటోరియంలో సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నది తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. కల్యాణలక్ష్మి, దళితులకు 3 ఎకరాలు, బీసీ రుణాలు, తదితర ఎన్నో సంక్షేమ పథకాలు విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందుతోందన్నారు. 24గంటల విద్యుత్ అందిస్తున్నది ఒక్క తెలంగాణ మాత్రమేనని, రైతుల దిగుబడి చూసి ఓర్వలేక బీజేపీ ప్రభుత్వం వద్దు కొనబోమంటే కేసీఆర్ ధాన్యం కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకున్నారని పేర్కొన్నారు. దళితబంధు ద్వారా రూ.10లక్షలు అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం బీసీలకు లక్ష ఆర్థికసాయం ఇస్తున్నట్లు చెప్పారు. అనంతరం కల్యాణ లక్ష్మి, బీసీ వృత్తిదారులకు లక్ష రూ.ఆర్థిక సాయం, సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, నాయకులు అబ్బగోని రమేష్, ఎంపీపీ విజయలక్ష్మి, కరీంపాష, మనిమద్దె సుమన్, జెడ్పీటీసీలు వెంకటేశం, వంగూరి లక్ష్మయ్య, కొండూరు సత్యనారాయణ, గోగుల శ్రీనివాస్, యామ దయాకర్, ఆలకుంట్ల మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కృషి

- దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దశాబ్ది ఉత్సవాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండలోని సాయిరమ్య ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సంక్షేమ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ సంబరాల్లో భాగంగా 522మంది లబ్దిదారులకు రూ.5.22కోట్ల షాదీముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం 2వ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరాం, ఎంపీపీలు మాధవరం సునీతా జనార్దన్ రావు, వంగాల ప్రతాప్‌రెడ్డి, పద్మహన్మానాయక్, జెడ్పీటీసీలు కంకణాల ప్రవీణవెంకట్‌రెడ్డి, కేతావత్ బాలునాయక్, అరుణసురేష్‌గౌడ్, వల్లపురెడ్డి, నాయకులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, రాజినేని వెంకటేశ్వర్‌రావు, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, చింతపల్లి సుభాష్‌గౌడ్, అర్వపల్లి నర్సింహ, ముత్యాల సర్వయ్య, రాజవర్ధన్‌రెడ్డి, ఆయా మండలాల బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి సేవలు మరువలేనివి



చండూరులో పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న స్రవంతి, కైలాస్ నేత తదితరులు

చండూరు: మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాల్వాయి స్రవంతిరెడ్డి అన్నారు. చండూరు మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేతతో కలిసి ఆమె నివాళులర్పించారు. కార్యక్రమంలో మేకల ప్రదీప్‌రెడ్డి, సంజయ్, గిరిబాబు, భాస్కర్, వెంకట్ గౌడ్, యాదగిరిరెడ్డి ఉన్నారు.

పాల్వాయి ఆశయాలను సాధిద్దాం



మర్రిగూడలో పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మర్రిగూడ: మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్ కోరారు. పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నర్సింహగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ కుటుంబ సభ్యులంతా ఏకతాటిపై ఉండి గోవర్ధన్‌రెడ్డి ఆశయాలను కాపాడుతూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య, సుధాకర్‌రావు, సిద్దాపురం జంగయ్య, మాధగోని కృష్ణయ్య, బండ యాదయ్య, పగిళ్ల యాదయ్య, కొట్టం శ్రీనివాస్, సిరిపంగి శ్రీనివాస్, ఎర్నేని అనిత, అలెగ్జాండర్, సిలివేరు వెంకటేష్, ఐతగోని వెంకటేష్, నూన్సావత్ రాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మర్రిగూడ మండల పరిధిలోని రాంరెడ్డిపల్లిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా కారింగు నర్సింహ, యూత్ అధ్యక్షుడిగా నక్క కిరణ్‌లను ఎన్నుకున్నారు.


ఎల్‌ఓసీ అందజేత



చెక్కు అందజేస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని వెంకబావితండాకు చెందిన కరెంటోతు మోహన్‌నాయక్ మంజూరైన రూ.3లక్షల ఎల్‌ఓసీని శుక్రవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌చందర్ రెడ్డి, వడ్త్య శంకర్, హథీరాం పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజమార్గం



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి

మిర్యాలగూడ టౌన్ : రాజీ మార్గమే రాజమార్గం అని మిర్యాలగూడ సీనియర్ సివిల్ జడ్జి డి.సుజయ్ అన్నారు. శుక్రవారం స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 10న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజీపడే క్రిమినల్, సివిల్, భూతగాదాలు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్, వివాహ, కుటుంబ తగాదాలు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, ఎలక్ట్రిసిటి, చిట్ ఫండ్స్, ఇన్సూరెన్స్ వంటి కేసులను ఇరుపక్షాల అంగీకారం మేరకు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె శ్రీనివాస్‌రెడ్డి, వాకిటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొంక వెంకన్న, న్యాయవాదులు ఎంవీ పవన్‌కుమార్, బహునూతల వేణుగోపాల్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి సాధించాలి

- స్టేట్ ఫిషరీస్ చైర్మన్ పిట్టల రవీందర్



మాట్లాడుతున్న పిట్టల రవీందర్

చిట్యాల: రాష్ట్ర ప్రభుత్వం మత్స్యరంగంలో తీసుకువస్తున్న పథకాలు, అధునాతన పద్ధతులను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని స్టేట్ ఫిషరీస్ చైర్మన్ పిట్టల రవీందర్ అన్నారు. శుక్రవారం చిట్యాలలో తెలంగాణ మత్స్యకారుల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో మత్స్యరంగంలో వస్తున్న మార్పులతో లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈటెల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆకుల వెంకన్న, రావుల రామలింగం, కావలి ఆంజనేయులు, బోయ నర్సింహ, గండూరు జనార్దన్ పాల్గొన్నారు.

భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎంఈఓ నర్సింహ

చిట్యాల: దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన భవిత కేంద్రాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కూకట్ల నర్సింహ కోరారు. చిట్యాలలోని భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన బడి బాట కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భవిత కేంద్రంలో దివ్యాంగులైన విద్యార్థులకు మనోధైర్యంతో జీవితంలో ఎదుగుదలకు ఉపయోగపడేలా విద్యాభ్యాసం కొనసాగుతుందన్నారు. 18 ఏళ్లలోపు దివ్యాంగులను భవిత కేంద్రంలో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ఆవుల గీత, సీఆర్పీలు జాన్ కిషోర్, జయకాంత్, సరిత పాల్గొన్నారు.

కేంద్రం మద్దతు ధర పెంచడం హర్షణీయం



రైతులను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

నకిరేకల్: వ్యవసాయ ఉత్పత్తులపై కనీస మద్దతు ధర పెంచిన రైతు బాంధవుడు ప్రధాని నరేంద్ర మోదీ అని బీజేపీ కిసాన్‌మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. పంటలకు మద్దతు ధర పెంపుపై నకిరేకల్ మండలం తాటికల్ గ్రామంలో బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం రైతులను సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యానాల శ్రీనివాస్‌రెడ్డి, గునుగుంట్ల సాయన్న, జిల్లా డాకయ్య, చెనగాని రాములు, చెనగాని అంజయ్య, లింగయ్య, వీరస్వామి, గురువయ్య, రామదాసు, లింగయ్య, యాదయ్య, జానయ్య తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలి



బడిబాట కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

మర్రిగూడ: మండల పరిధిలోని కుదాభక్షపల్లిలో ఉపాధ్యాయులు శుక్రవారం బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు వాహిద్, రవి తదితరులు పాల్గొన్నారు.